# సూర్య

నేటి దినపత్రిక

చిత్తూరు | తిరుపతి

గురువారం | 08 ఫిబ్రవరి 2024 | పేజీలు 8


ఎర్రచందనం స్మగ్లర్లు అడ్డూ అదుపు లేకుండా బరితెగిస్తున్నారు...ఎవడైతే మాకేంటి? అడ్డొస్తే తొక్కేయడమే...ఇదీ ప్రస్తుతం జరుగుతున్న స్మగ్లర్ల రాజ్యం...వీరికి కొందరు ఖద్దరు నాయకుల అండ దండలు పుష్కలంగా ఉన్నాయి..ప్రదానంగా చిత్తూరు, కడప, కర్నూలు, కొద్దీ పాటి అనంతపురం జిల్లాల్లో విస్తరించి ఉన్న శేషాచలం అడవులు ఇప్పుడు బోడి కొండలుగా మారిపోతున్నాయి. దీనికి స్మగ్లర్లు ఇస్తా రాజ్యాంగ అడవుల్లోకి వెళ్లి ఎర్రచందనం వృక్షాలు నరికి విదేశాలకు తరలిస్తున్న ఇప్పుడు పట్టించుకునే అధికారులు కరువయ్యారు...

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్

## ఖద్దరు కనుసన్నల్లో



# రెడ్ స్మగ్లర్లు?

- ఎవడైతే మాకేంటి?
- అడ్డొస్తే తొక్కేయడమే
- రెచ్చిపోతున్న ఎర్ర దండు
- విచ్చల విడిగా విదేశాలకు ఎగుమతి

నాడు..

టీడీపీ ప్రభుత్వ హయాంలో శేషాచలం కొండల్లో ఎర్ర చందనం స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపారు. ఓ సందర్భంలో స్మగ్లర్లను ఎన్ కౌంటర్ కూడా చేశారు. అప్పట్లో దుంగల దొంగల్ని ఎడా పెడా పట్టేసుకున్నారు. ఐజీ స్థాయి అధికారితో భద్రత బలగాన్ని ఏర్పాటు చేశారు. అడవుల్లో సైతం సీసీ కెమెరాలు పెట్టారు. కానీ ఇప్పుడేమయింది ? దొంగ చేతికి రాజ్యం వెళ్లింది.. స్మగ్లర్ల ఇష్టారాజ్యం అయింది. స్మగ్లర్లు.. వారి ముసుగు



నేతలు వేల కోట్లు అక్రమార్జనకు పాల్పడ్డారు. గత ఐదేళ్లలో ఎర్రచందనం స్మగ్లర్లపై తూతూ మంత్రం దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. శేషాచలం కొండల్లో విచ్చలవిడిగా ఎర్రచందనం కొట్టివేత జరుగుతోంది. ఎంత దారుణం అంటే.. తిరుమల కొండల మీద కూడా ఇలా ఎర్రచందనం కొట్టేసి తీసుకెళ్తూ అలిపిరి దగ్గర పట్టుబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఏదో కమ్యూనికేషన్ గ్యాప్ తో ఆ పట్టుబడిన ఘటనలు ఉన్నాయేమో కానీ అత్యధికం తరలిపోయాయి. గతంలో తమిళ నాడు నుంచి కూలీల్ని రప్పించి.. కొట్టిచేవారు. కానీ గత ఐదేళ్లుగా అది వ్యవస్థీకృతం అయింది. కడప, చిత్తూరు జిల్లాలకు చెందిన బడా స్మగ్లింగ్ నేతలే.. ముఠాల్ని నడుపుతూ వేల కోట్లు ఆర్జించారు.

మిగతా 03 ▸▸

తిరుపతి టిడిపి

# ఎంపి అభ్యర్థిగా నిహారిక!

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :

**తిరుపతి లోక్ సభ టిడిపి అభ్యర్థిగా అంగలకుత్తి నీహారిక పేరు ఖరారు అయినట్టు తెలిసింది. అయితే ఇప్పటివరకు అధికారికం గా ఖరారు కాలేదు... ఇదిలా ఉండగా మాజీ ఐఏఎస్ అధికారి రత్న ప్రభ కుమార్తె అయిన నిహారిక మాజీ రాజ్యసభ సభ్యుడు మనోహర్ కోడలు. ఆమె తండ్రి కె.చంద్రయ్య కూడా ఐఏఎస్ అధికారిగా పనిచేశారు.**

రత్నప్రభ కర్ణాటక రాష్ట్ర సిఎస్‌గా పనిచేసి రిటైర్ అయ్యాక బిజెపిలో చేరారు. 2021లో జరిగిన తిరుపతి లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఆమెకు 57,080 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి మద్దిల గురుమూర్తి తన సమీప ప్రత్యర్థి టిడిపి అభ్యర్థి పనపాక లక్ష్మి పైన 2,71,592 ఓట్ల మెజారిటీ సాధించారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అయిన నీహారిక మాదిగ సామాజిక వర్గం కావడం కలసి వచ్చింది. రాష్ట్రంలో నాలుగు లోక్ సభ స్థానాలు, 29 అసెంబ్లీ నియోజక వర్గాలు ఎస్సీ సామాజిక వర్గాల వారికి రిజర్వ్ చేశారు. ఇందులో సగం స్థానాలు తమకు కావాలని మాదిగ వర్గీయులు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో పోలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య కీలక పాత్ర పోషించారు. ఆ మేరకు చంద్రబాబు కూడా గతంలో హామీ ఇచ్చారు. దీనితో తిరుపతి, బాపట్ల స్థానాలు మాదిగలకు, అమలాపురం,

03





బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను

# 100 శాతం సాధించాలి

రైతులకు వ్యవసాయ రుణాలు : జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీ శ

(తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో)

జిల్లాలో వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ వంటి ప్రాదాన్యత రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు మంజూరులో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డా.జి .లక్ష్మీ శ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. బుధవా రం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చైర్మన్ హెూదాలో ఎల్డీఎం సుభాష్ ఆర్బిఐ ఎల్డిఓ పూర్ణిమ, వివిధ బ్యాంకు అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలతో పాటు వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు

మిగతా 03 ▸▸



అధికారులకు నిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్

మార్పులు చేర్పులపై

# రీ సర్వే : కలెక్టర్

03

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఫారం 8 ద్వారా వచ్చిన మార్పులు చేర్పులు మరణిం చిన వాటికీ సంబంధించి బి యల్ ఓ ల ద్వారా మళ్ళీ ఒక్కసారి సర్వే చేయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం హాల్ నందు డిఆర్ఓ యన్. రాజశేఖర్‌తో కలసి ఓటర్ జాబితా, ఫారం 6,7 8 ద్వారా వచ్చిన వాటి పై పోలింగ్ కేంద్రాల కు సంబంధించి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఆర్డీఓ లు, తహశీల్దార్లు కొత్త వారు రావడం జరిగిందని తెలిపారు. ఫారం 8 ద్వారా వచ్చిన మార్పులు చేర్పుల తోపాటుగా మరణించిన వాటికీ సంబంధించి బి యల్ ఓ ల ద్వారా మళ్ళీ ఒక్కసారి ఇంటింటికీ వెళ్లి సర్వే చేయించడం జరుగుతుందని తెలిపారు. డబుల్ ఎంట్రీ ఓట ర్లు లేరని బిఎల్ఓలు

## శ్రీవారి సేవలో వైసీపీ ఎమ్మెల్యే పి పూర్ణచంద్ర ప్రసాద్



**తిరుమల, మేజర్‌న్యూస్:** వైసీపీ ఎమ్మెల్యే పి పూర్ణచంద్ర ప్రసాద్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల వైసీపీ ఎమ్మెల్యే పి పూర్ణచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ పార్టీకి ప్రజా అధికంగా బలం ఉందన్నారు. పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని సీఎం జగన్ మార్పులు చేర్పులు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రెండో సారి వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం ఆదేశానుసారం పనిచేసేందుకు సిద్ధంగా ఉందన్నారు.

### శ్రీవారి సేవలో మృదంగ విద్వాన్సులు

## పద్మశ్రీ ఏళ్ల వెంకటేశ్వరావు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని మృదంగ విద్వాన్సులు పద్మశ్రీ ఏళ్ల వెంకటేశ్వరావు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపం డితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల మృదంగ విద్వాన్సులు పద్మశ్రీ ఏళ్ల వెంకటేశ్వరావు మాట్లాడుతూ టీటీడీ అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. నదనీరాజనం అద్భుతమైన కార్యక్రమం చేపడుతుందని చెప్పారు. చిరంజీవి, వెంకయ్య నాయుడుకి పద్మ అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కళాకారులను గుర్తించి ఇలాంటి అవార్డులు మరెన్నో ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

### – వైయస్సార్ పార్టీ మహిళా నేత బియ్యపు పవిత్ర రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం,కుక్కలగుంట గ్రామం ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు కోరారు. 2 నెలలలో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై కపట ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి అని అన్నారు. పవిత్ర రెడ్డికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏర్పడు మండల ఇంఛార్జి కిషోర్ రెడ్డి,మండల అధ్యక్షులు రమణయ్య యాదవ్,సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్ యాదవ్,కో ఆప్షన్ మెంబర్ బత్తి సెట్టి,సర్పంచ్ క్రిష్ణయ్య, మధు, వెంకటేష్, లక్ష్మయ్య, సుబ్రమణ్యం, చాంబయ్య,వెంకట్ క్రిష్ణయ్య,రామ్ బతయ్య యాదవ్, మోహన్ ప్రియ, సురేఖ, గుణ నాయుడు, మస్తాన్, సుధీర్, గురునాథ్, రామాచారి, కరిముల్ల, ఈశ్వర్, వెంకటేష్, దామోదర రెడ్డి, మని, రమేష్ మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



వైయస్సార్ పార్టీ ప్రచారంలో బియ్యపు పవిత్ర రెడ్డి

## జగన్ పాలనపై ఓవి రమణ స్పందించాలి : మధుబాబు



**తిరుపతి ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్ :** కాపుల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తున్న హరిరామ జోగయ్యను కించపరిచేలా మాట్లాడడం టిటిడి మాజీ పాలక మండల సభ్యులు ఓవి రమణకు తగదని, జగన్ పాలనపై స్పందిస్తే బాగుంటుందని కాపు సంక్షేమ సేన రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తిన మధుబాబు అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాపులను కలుపుకుంటూ జనసేన టిడిపి ఉమ్మడిగా సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జనసేన పార్టీకి కాపు సంక్షేమ సేన అనుబంధంగా క్షేత్రస్థాయిలో కాపుల ఐక్యతకు, జనసేన గెలుపుకు పనిచేస్తుందన్నారు. ఓవి రమణ బోర్డు సభ్యుడుగా ఉండి పెద్ద పెద్ద వాళ్లతో పరిచయాలు కలిగిన తిరుపతికి ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కురువృద్ధుడిగా హరిరామ జోగయ్య కేవలం కాపులకు లబ్ధి చేకూరాలని ఒత్తులో భాగంగా కాపుల జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయింపు జరగాలని కోరి లేఖ రాయడం ఎలా తప్పు అవుతుందో ఓవి రమణ చెప్పాలన్నారు. కాపులంతా ఐక్యంగా కదులుతున్న ఈ సమయంలో ఓవి రమణ ఇలాంటి ప్రకటనలు చేస్తూ విమర్శలకు దిగడం మంచిది కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన తిరుపతి అధ్యక్షులు హిమవంత్, తిరుపతి వర్కింగ్ ప్రెసిడెంట్ రాజమోహన్, సురేష్ రాయల్, పవన్, రత్నం పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే చంద్రబాబు సీఎం కావాలి

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే నారా చంద్రబాబు నాయుడు సీఎం కావాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కొర్లగుంట పెరుమాళ్ మధు స్పష్టం చేశారు. స్థానిక గేట్ కళాశాలలో బుధవారంఅంధకారంలో నిరుద్యోగ ఆంధ్రాయువత మీ ఓటు విలువ ఏంటో ఉపయోగించు అనే అంశంపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏపీలో ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో యువత మన రాష్ట్రంలో కంటే పక్క రాష్ట్రాల్లోనే ఎక్కువగా మక్కువ చూపిస్తున్నారు. అంతేకాకుండా ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారని తెలియజేశారు. 24 శాతం నిరుద్యోగ రేటు తో దేశంలోనే అత్యధిక గ్రాడ్యుయేట్ నిరుద్యోగులు ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఎన్ని డిగ్రీలు చేసినా ఉద్యోగాలు రాకపోవడంతో యువత భవిష్యత్ పై ఆశలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ తుగ్లక్ పాలనలో 2100 మంది గ్రాడ్యుయేట్లు ఆత్మహత్యకు పాల్పడ్డారనీ చెప్పారు. అవినీతిని అంతం చేయాలన్నా , అభివృద్ధికి బాటలు వేయాలన్న ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్న యువతే కీలకం అన్నారు. యువత ప్రతి ఒక్కరూ చంద్రబాబును సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి ఆర్.పి శ్రీనివాసులు , కంకణాలరజనికాత్, తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, తిరుపతిపార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కొట్టే హేమంత్, కుమారమ్మ ,తిరుపతి నగర అధ్యక్షులు సందీప్, లోకేష్, గోపి, శ్రీరాం బాబి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని విమర్శించిన వారు తమ పదవులకు రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామి కొందరు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజా ప్రతినిధులు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ మండల కేంద్రంలో మంత్రికి ఓడిస్తామని చెప్పడం దారుణమని. అన్నూరు సర్పంచ్ సుందర్ రాజ్ ఆదామన్నారు. కార్వేటి నగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి వద్ద తన బావమరిది రమేష్ మంత్రి వ్యక్తిగత కార్యదర్శిగా ఉండి ప్రభుత్వ నుండి నెలకు 30000 రూపాయలు జీతం తీసుకుంటూ, కాంట్రాక్టర్లు లబ్ధి పొంది దాదాపు 30 కోట్ల రూపాయలు పనులు చేసి లబ్ధి పొంది తన మామను విమర్శించడం దారుణం అన్నారు. అన్నూరు పంచాయతీని రెండుగా విభజించి పాదిరి కుప్పం పంచాయతీ వేరు చేసి తన సొంత మామ దొరసామిని పంచాయతీ సర్పంచ్‌గా చేసి తన మామ ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగులు వద్ద డబ్బులు తీసుకుని మోసం చేసి పోలీసు కేసు నమోదు చేయడం జరిగిందని. వారి మధ్య విభేదాలు తలెత్తయన్నారు. తన మామ దొరస్వామి, ఎర్రమురాజు పల్లి ఎంపీటీసీ సభ్యురాలు రాధిక, ఆలత్తూరు ఎంపీటీసీ దేవిప్రియ, తమ పదవులకు స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీచేసి గెలుపొందాల న్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి నాయకులు కార్యకర్తలు ఐకమత్యత్వం ఉంది 50,000 మెజార్టీ పైగా మెజార్టీతో గెలుపొందాయి విధంగా పనిచేయాలని సూచించారు. హాలో ఎంపీటీసీ సభ్యులు మురగయ్య, ఎస్సీ సెల్ నాయకుడు గోపి, మాజీ ఎంపీటీసీ వెంకటరత్నం, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, శ్రీనివాసులు, హమీద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపిని ఆదరించండి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాలుతో రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సూచనలుతో శ్రీకాళహస్తి నియోజకవర్గములో అనేక గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు విస్తృతంగా పర్యటించి పార్టీ గెలుపు కోసం ప్రచారం చేపట్టారు. అందులో భాగంగా కల్లిపూడి, తాటిపర్తి, మల్లిగుంట గ్రామాల్లో ఇంటికి వెల్లి కరపత్రాలు, బీజేపీ నేత నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్రమోదీ పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అవి అమలు జరుగుతున్నాయా లేదా అని వికసిత్ భారత్ సంకల్ప బస్ యాత్ర గ్రామ సభలు ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. 2020 సం.రం నుంచి పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం కరోన సమయం నుంచి 2029 సం.రం వరకు నరేంద్రమోదీ ఉచిత రేషన్ బియ్యం పేదలకు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి అన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీకీ మరొక్కమారు – శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కోలా ఆనంద్ కీ ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రతిఒక్కరిని కోరుతూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేడం కృష్ణయ్య, ఓబీసీమోర్చా జిల్లా సెక్రటరీ పెద్దపాలెం రవి అచ్చారి, మండల ప్రధాన కార్యదర్శి కందాటి ముని రాజ, కిసాన్ మోర్చా అధ్యక్షులు చొక్కాని రవిచంద్ర, దళిత మోర్చా కొప్పల వాసు, ఓబీసీమోర్చా పుచ్చకాయల రమేష్ యాదవ్, యువ మోర్చా అధ్యక్షులు చొక్కాని బిందు కుమార్ రాయల్, సాంబయ్యపాలెం లోకేష్ రెడ్డి, పురుషోత్తం, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులు ఆరోగ్య నియమాలపై అవగాహన పెంచుకోవాలి

**తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో :** అర్చకులు ఆరోగ్య నియమాలపై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ పి.మురళీకృష్ణ కోరారు. టీటీడీ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు శ్రీ వేంకటేశ్వర ఉద్యోగుల శిక్షణ సంస్థ(శ్వేత) ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పునశ్చరణ తరగతులు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ పి.మురళీకృష్ణ "మన ఆరోగ్యం మన చేతుల్లోనే" అనే అంశంపై మాట్లాడుతూ వైద్యశాస్త్రంలో వ్యాయామానికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలన్నారు. మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగేందుకు యోగా ఉపకరిస్తుందన్నారు. అర్చకులు చేసే అనుష్టాన ప్రక్రియ ప్రాణాయామంలో ఒక భాగమేనన్నారు. మనసు లగ్నం చేసుకోవడానికి యోగా, సూర్య నమస్కారాలు దోహదం చేస్తాయని వివరించారు. అనంతరం ఆరోగ్యకర ఆహార అలవాట్ల గురించి తెలియజేశారు.ఆ తరువాత తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు శ్రీ రామకృష్ణ దీక్షితులు వైఖానస ఆగమంలోని అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీటీడీ వైఖానస ఆగమ సలహాదారు పి.సీతారామాచార్యులు, టీటీడీ ఆలయాల వైఖానస అర్చకులు పాల్గొన్నారు.

## మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబియన్..



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు వారియర్స్ పేరుతో ఏర్పాటు చేసిన సభ్యులు శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువత వారి మొదటి ఓటు యొక్క అవష్యాకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, రాష్ట్ర కార్యదర్శి బాలాజీ రెడ్డి, యువత రాష్ట్ర నాయకులు ప్రతాప్,మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు కృష్ణ టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు కొబాకు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు హేమంత్, యువత నాగరాజు రెడ్డి, ఐటీడీపి ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు తొలగింపు..



కార్వేటినగరం, మేజర్ న్యూస్: కార్వేటినగరం మేజర్ పంచాయతీ మత్స్య విలాస వీధిలో అక్రమాలను పంచాయతీ కార్యదర్శి మణి ఆధ్వర్యం లో ఆక్రమంలో తొలగిం చారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించండి - బొజ్జల రిషితా రెడ్డి

శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి మండలం వెల్లంపల్లి గ్రామం నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి వెల్లంపల్లి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్య నాయుడు, యూనిట్ ఇంచార్జి కృష్ణ రెడ్డి, రవీంద్రనాద్ రెడ్డి,వెంకటరమణ, మణి యాదవ్, రాజా, హరి కృష్ణ, కృష్ణమనాయుడు,రఘు నాయుడు, కృష్ణ యాదవ్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిరుపతి టిడిపి ఎంపి అభ్యర్థిగా నిహారిక!

**మొదటి పేజీ తరువాయి**

చిత్తూరు స్థానాలు మాల సామాజిక వర్గానికి ఇవ్వాలని నిర్ణయించారు.1999లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నందిపాక వెంకట స్వామి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి చింతా మోహన్ పై 12,497 ఓట్ల మెజారిటీ సాధించారు. అయితే 2009 లో వర్ల రామయ్య టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి చింతా మోహన్ చేతిలో 19,276 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఈ నేపథ్యంలో తిరుపతి ఆ సామాజిక వర్గానికి కేటాయించారు. మొదటి జాబితాలో ఆమె పేరు ప్రకటిస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇదిలా ఉండగా సత్యవేడు ఎమ్మెల్యే స్థానం కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన హెలెన్ కు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అయితే జేడి రాజశేఖర్ తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. దీనితో ఉమ్మడి జిల్లాలో ఇక మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు అవకాశాలు లేవని అంటున్నారు. చిత్తూరు లోక్ సభ స్థానం మాల సామాజిక వర్గానికి ఇస్తారని అంటున్నారు. దీనితో మాజీ కేంద్రమంత్రి పనపాక లక్ష్మీ, గంగాధర నెల్లూరుకు చెందిన రిటైర్డ్ ఎస్పీ చిన్నస్వామి, తిరుపతికి చెందిన మాజీ ఐ ఆర్ ఎస్ అధికారి హరిబాబు, పూతలపట్టు మాజీ ఎంఎల్ ఏ డా. రవి, శాంతిపురానికి చెందిన జయప్రకాశ్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షుడు పీటర్, సినీనటుడు సప్తగిరి ప్రసాద్, జీడీ నెల్లూరు టీడీపీ ఇంచార్జి థామస్ సోదరుడు నిధి కూడా చిత్తూరు పార్లమెంటు టిక్కెట్టును ఆశిస్తున్నారు.

# ఖద్దరు కనుసన్నల్లో రెడ్ స్మగ్లర్లు

**మొదటి పేజీ తరువాయి**

**ఈ నాయకుడు ఎవరికి తీసి పోడు**

తిరుపతిని ఆనుకుని ఉండే ఓ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధి ఆర్థిక సామర్థ్యం చాలా తక్కువ. కొన్ని వాటర్ ట్యాంకర్లు.. కొన్ని లారీలు తప్ప ఆయనకు పెద్దగా వ్యాపారాలు లేవు. వేసవి కాలం వస్తే తిరుమల కొండలకు నిప్పు పెట్టేసి.. ఆర్పేందుకు వాటర్ ట్యాంకర్లు పంపి సొమ్ము చేసుకుంటారన్న పేరు ఉంది. ఆయన గత ఐదేళ్లుగా ఊహించనంతగా ఖర్చు పెట్టారు. ఓటర్లకు విచ్చలవిడిగా తాయిలాలు పెట్టారు. తన బాస్ రాజకీయ అవసరాలకు ప్రతి రూపాయి ఆయనే ఖర్చు పెడతారు. చివరికి పొరుగు రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ఆయనే ప్రధాన ఫైనాన్షియర్‌గా మారారు. ఇప్పుడు ఆయనతో పాటు కుమారుడు రంగంలోకి దిగుతున్నాడు. రెండు జిల్లాల ఖర్చులన్నీ తాను పెట్టుకుంటానని ఆయన భరోసా ఇచ్చి ఎంపీ టిక్కెట్ పొందాడు. ఆయనకు వస్తున్న సొమ్మంతా ఎర్రచందనం స్మగ్లింగేనని బహిరంగ రహస్యం.

**అదే దారిలో చిత్తూరు నాయకుడు**

చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు గంగిరెడ్డి అనే ఇంటర్నేషనల్ ఎర్రచందనం స్మగ్లర్ ను విదేశాల నుంచి అరెస్టు చేసితీసుకు వచ్చారు. జగన్ రెడ్డి వచ్చాక ఆయన బయటకు వచ్చి పెద్ద మనిషిగా చెలామణి అవుతున్నారు. కానీ తన వ్యాపారాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారని అక్కడ ఉన్న అందరికీ తెలుసు. ఎర్రచందనం స్మగ్లర్లు వైసీపీ తరపున రాజకీయంగా కీలక పదవులు పొందుతున్నారు. చిత్తూరు జిల్లా సిట్టింగ్ ఎమ్మెల్యే .. బలిజ వర్గానికి చెందిన ఆరణి శ్రీనివాసుల్ని తప్పించి.. ఎర్రచందనం స్మగ్లరకు జగన్ రెడ్డి టిక్కెట్ ఇచ్చారంటే ఆ అనుబంధం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమం లో సమాజం, జాతి సంపదను పరిరక్షించాలచిన నాయకులే అడవులు కొల్లగొడుతుంటే అడ్డుకునే వారు ఎవరో దేవునికి తెలియాలి...

## బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను

# 100 శాతం సాధించాలి..

**మొదటి పేజీ తరువాయి**

బ్యాంకర్లందరూ సహకరించి సమిష్టిగా రుణాలను మంజూరు చేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలన్నారు. పి.ఎం.ఈ.జి.పి రుణాలు అందజేయడంలో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్నామని అభినందిస్తూ కొంతమంది బ్యాంకర్లు బాగా రుణాలు అందజేస్తూ లక్ష్యానికి మించి మంచి పనితీరు చూపిస్తున్నారని, కొంతమంది బ్యాంకర్లు వెనుకబడి ఉన్నారని వారు కూడా వారికి నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చుకొని గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ఏపీ టిడ్కో పట్టణంలోని పేదలకు గృహాలు అందించే బృహత్తర కార్యక్రమానికి బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని, బ్యాంక్ లింకేజ్, జగనన్న తోడు, పీఎంఈజీపి రుణాలు, తదితర ప్రాధాన్యత పథకాలకు సకాలంలో రుణాలు అందజేసి గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని, సంబంధిత అధికారులు డిఆర్డిఏ, మెప్మా, పరిశ్రమల శాఖ వారు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని లక్ష్యాలు సాధించేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి వారి అభివృద్ధి కోసం సకాలంలో రుణాలు మంజూరు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి మండలంలో రైతులకు వ్యవసాయ రుణాలను గురించి అవగాహన కల్పించేలా క్యాంపులు నిర్వహించి వచ్చిన దరఖాస్తులను బ్యాంకర్లకు పంపించి అర్హులైన వారికి రుణాలను మంజూరు చేయించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ శేష గిరి రావు, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ దా. శ్రీనివాసులు, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జయకుమార్, నాబార్డ్ డి.డి.ఎం సునీల్, పథక సంచాలకులు డిఆర్డిఏ జ్యోతి మెప్మా రాధమ్మ, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి సతీష్, జిల్లా పట్టు పరిశ్రమల శాఖ అధికారి గీతా రాణి, తదితరులు పాల్గొన్నారు.

# మార్పులు చేర్పులపై రీ సర్వే..

**మొదటి పేజీ తరువాయి**

లెటర్లు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 93 శాతం ఓటర్ కార్డుకు ఆధార్ లింక్ చేయడం జరిగిం దన్నారు. నామినేషన్లు వేసే వరకు ఫాం 6 ద్వారా కొత్త ఓటర్ గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. 18 నుండి 22 సంవత్సరాల యువత కొత్తగా ఫారం 6 ద్వారా ఓటర్ గా నమోదుకు సంబంధించి ఆధార్ కార్డు తో పాటు స్కూల్ సర్టిఫికేట్ ను తప్పని సరిగా అందజేయాలన్నారు. పోలింగ్ బూత్ నుండి వేరే పోలింగ్ బూత్ కు నియోజకవర్గము నుండి వేరే నియోజకవర్గానికి మార్పులు చేసుకున్న వాటికి సంబంధించి రిపోర్టును బి యల్ ఓ లు ఈఆర్ఓల కు రిపోర్టును పంపిం చాలన్నారు. నేటి నుండి జిల్లా కలెక్టరేట్ నందు డిప్యూటీ కలెక్టర్ అధ్యక్షతన ఒక్క టీం పని చేస్తుందని ఈ టీం అనుమానం ఉన్న 6, 7, 8 ఫారంలకు సంబంధించి వచ్చిన వాటిని పరిశీలించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిం దని, ఇంకా ఎక్కడైనా పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే రాజకీయ పార్టీల నాయకులు వాటికి సంబంధించి వివరాలను డిఈఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురా వాలని వారికి సూచించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ త్యాగరాజులు, జూనియర్ సహాయకులు త్యాగరాజులు, కాంగ్రెస్ పార్టీ నుండి డిసిసి అధ్యక్షుడు భాస్కర్,పరదేసి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, సిపిఎం జిల్లా సెక్రెటరీ వి.గంగరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సెక్రెటరీ వి.సురేంద్ర కుమార్, వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. ఉదయ్ కుమార్,బహుజన సమాజ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి.భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## భహిరంగ వేలం ద్వారా

# అమ్మవారికి రూ.3,18,74000ల ఆదాయం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు ఒక సంవత్సర కాలమునకు ప్రతి ఏడాది నిర్వహించే బహిరంగ వేలము నందు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి విక్రయాలు యాభై లక్షల ఇరవై ఏడువేల రూపాయలతో రమణ దక్కించుకున్నాడు. పూల హారములు, నిమ్మకాయ హారములు,వడిబాల సమాగ్రి,చీరలు, జాకెటు పీసులు విక్రయించుకొనుట నలభై లక్షల రూపాయలకు రఘుపతి దక్కించుకున్నాడు, పెద్దభోగము, చిన్నభోగము సేకరించుకొనే హక్కును తొంభైలక్షల నాలుగు వేల రూపాయలకు లోకేష్ దక్కించుకున్నారు. పెద్దభోగము, చిన్నభోగము శుభ్రపరిచే హక్కును యాభై ఏడు లక్షల రెండువేల రూపాయలకు సురేష్ బాబు దక్కించుకున్నారు. కొండపైన క్లాక్ రూముల నిర్వహణ హక్కును ముప్పై ఆరు లక్షల నలభైవేలకు వెంకట్రమణ దక్కించుకున్నాడు. రవికలు,జాకెట్లు సేకరించుకొని విక్రయించుకొనే హక్కును నలభై ఐదు లక్షల వెయ్యి రూపాయలకు లలితమ్మ దక్కించుకున్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం యాభై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయలు అధికంగా వచ్చినదని,ఆశించిన స్థాయిలో పాట రానందున టోల్ గేట్ నిర్వహణ,తలనీలాల సేకరణ వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వి.నాగరాజ రెడ్డి, సభ్యులు కే.రామ్ దాస్,జి.భారతి, యం.బుడ్డమ్మ,యస్.పవన్ కుమార్, యన్.భాస్కర్ రెడ్డి, కే.హైమావతి, డి.రెడ్డెమ్మ, కార్యనిర్వాహణాధికారి చంద్ర మౌళి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వసుంధర, పంచాయతీ సర్పంచ్ సోని, చౌడేపల్లి పోలీసులు, సప్తగిరి బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార అభివృద్ధిలో మెలకువలు ఎంతైనా అవసరం



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** వ్యాపార అభివృద్ధిలో మెలకువలు ఎంతైనా అవసరమని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి భారతి అన్నారు. జాతీయ స్టార్టప్ డే సెలబ్రేషన్‌లలో భాగంగా బుధవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎస్ఎస్ఐ ఈ-టెక్నా లజీ బిజినెస్ ఇంక్యుబేటర్ ద్వారా "వేస్ ఆఫ్ ఐడియా జనరేషన్, కీలక అంశాలు" అనే అంశంపై వర్చువల్ గెస్ట్ లెక్చర్ నిర్వహించబడింది. ఎఫ్‌సిఐఎం, మార్డెసిన్నో వెంచర్స్ వ్యవస్థాపకుడు శ్రీదేబాసిష్ భట్టాచార్య, సుస్థిరతను పెంపొందించడంలో వ్యాపార వృద్ధిని నడిపించడంలో విజయవంతమైన ఐడియా జనరేషన్ మరియు కొత్త ప్రోడక్ట్ డెవలప్‌మెంట్ మధ్య ఏనర్జీ యొక్క కీలక పాత్రను హైలైట్ చేస్తూ అంతర్దృష్టితో కూడిన ప్రసంగాన్ని అందించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. భారతి, ఎస్ఎస్ఐ ఈ-టిబిఐ వర్ధమాన వ్యవస్థాపకులకు వారి ఆవిష్కరణలను వాస్తవంగా మార్చడానికి అవసరమైన మౌలిక సదుపాయాల మద్దతు మార్గదర్శకత్వాన్ని అంద జేస్తుందని సూచించారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. భారతి, ఆవిష్కర్తలు విద్యార్థులతో ఇటువంటి వేడుకలు దేశంలో వ్యవస్థాపకత ఆవిష్కరణల స్ఫూర్తిని పెంపొందించడానికి దోహదపడతాయని, "ఆత్మ నిర్భర్ భారత్" సాధించే జాతీయ లక్ష్యానికి అనుగుణంగా ఉన్నాయన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజనీ, టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌లు నిర్వహించే ఫోకస్డ్ ప్రోగ్రామ్స్ యొక్క ప్రాముఖ్యతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఉత్ప్రేరకంగా పనిచేయగల సామర్థ్యాన్ని చెప్పారు. ఎస్ ఎస్ ఐఈ కార్యదర్శి ప్రొఫెసర్ ఎస్. జ్యోతి మాట్లాడుతూ ఆవిష్కరణ వ్యవస్థాపకత యొక్క సంస్కృతిని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిధి-ప్రయాసీస్ స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ కింద ఎస్ఎస్ ఐఈ టిబిఐ నుండి వివిధ వ్యాపార ఇంక్యుబేటర్లు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

## కంచనపల్లె వద్ద రోడ్డుకు మరమ్మతులు

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** మండలంలో మిచౌంగ్ తుపాను కారణంగా కంచనపల్లెకు వెళ్లే రోడ్డు బాగా దెబ్బతింది. ఈ విషయం స్థానికులు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే ఆ రోడ్డును పరిశీలించారు. అనంతరం ఈ సమస్యను వైసీపీ మండల సీనియర్ నేత ఉన్నం వాసుదేవనాయుడు, ఎంపీడీవో రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు ఎక్కువగా కోత కోయడం వలన వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారని... ఈ కోతలకు మట్టి తోలి మరమ్మతులు చేయించాలని వారికి విజ్ఞప్తి చేశారు. కలవగుంట భరత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు వాసుదేవనాయుడు, ఎంపీడీవో రవికుమార్ వెంటనే స్పందించి కంచనపల్లె రోడ్డుకు మరమ్మతులు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు కంచనపల్లె రోడ్డుకు మరమ్మతులు చేశారు. ఇందుకు కలవగుంట భరత్ రెడ్డి అధికారులకు, వైసీపీ నేత వాసుదేవనాయుడుకు కృతజ్ఞతలు తెలియచేశారు. రోడ్డు మరమ్మతుకు కృషి చేసిన కలవగుంట భరత్ రెడ్డిని కంచనపల్లె వాసులు అభినందించారు. కాగా చిట్టత్తూరు, కొత్తకండ్రిగ వద్ద కూడా రోడ్డుకు మరమ్మతులు చేయాలని కలవగుంట భరత్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలి

## : జెఈవో సదా భార్గవి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్‌న్యూస్ :** టీటీడీ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని జెఈవో సదా భార్గవి కోరారు. శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల 31వ వార్షికోత్సవం ప్రిన్సిపాల్ డా.సి.భువనేశ్వరి అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఈవో సదా భార్గవి విచ్చేసి విద్యార్థినుల తల్లిదండ్రుల సౌకర్యార్థం నిర్మించిన ధాత్రి సదన్ ను ప్రారంభించారు. అనంతరం జెఈవో మాట్లాడుతూ నీట్, ఎంసెట్, లాసెట్, సిఏ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు కోచింగ్ వసతి కల్పిస్తామన్నారు. గత సంవత్సరం వచ్చిన ఫలితాలను అభినందించారు. ఈ ఫలితాల సాధనకు కారకులైన డీఈవోకు, ప్రిన్సిపాల్‌కు అధ్యాపకులకు, విద్యార్థినులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించాలని కోరారు. భక్తుల కానుకల ద్వారా టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో, ఏకాగ్రతతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలన్నారు. కళాశాలలో నిర్వహించే మెంటార్ షిప్, ప్రేరణ లాంటి కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. విద్యార్థినులకు నెలకోసారి తిరుమల స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. విద్యార్థినులు చదువుతోపాటు తమకు నచ్చిన రంగంలో రాణించేందుకు సాధన చేయాలన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన టీటీడీ న్యాయాధికారి వై.వీర్రాజు మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో టీటీడీ విద్యను అందిస్తోందని, చక్కగా వినియోగించుకోవాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థినులది సందిగ్ధ వయసు కావున అనేక ప్రభావాలు ఉంటాయని, అధ్యాపకులు, తల్లిదండ్రుల సలహాలను తప్పక పాటించాలని సూచించారు. కళాశాలలో చేరిన మొదటి రోజే దృఢమైన ఆశయం ఏర్పరచుకోవాలని, తల్లిదండ్రులు మీ గురించి గర్వంగా చెప్పుకునేలా ఎదగాలని కోరారు. గౌరవ అతిథిగా విచ్చేసిన టీటీడీ డీఈవో డా. ఎం.భాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ టీటీడీ నిర్వహిస్తున్న 33 విద్యాసంస్థలు ఏ ప్లస్ గ్రేడ్ తో దూసుకుపోతున్నాయని తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను మానసికంగా దృఢంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం టీటీడీ విద్యాసంస్థల ప్రత్యేకత అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎదుగుదలకు దోహదపడిన డా. రాజేశ్వరిమూర్తి, డా. ప్రేమావతి సేవలను కొనియాడారు. టీటీడీ సహాయ న్యాయాధికారి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ టీటీడీ విద్యాసంస్థల్లో చదవడం పూర్వజన్మ సుకృతమని తెలియజేశారు. ముందుగా ప్రిన్సిపాల్ కళాశాలలో విద్యార్థినుల సర్వతోముఖాభివృద్ధికి చేపట్టిన చర్యలను, వార్షిక నివేదికను వినిపించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తెలుగు అధ్యాపకులు డాక్టర్ ప్రేమావతి, డా.మీనా కుమారి, హాస్టల్ వార్డెన్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# స్వామి దర్శన భాగ్యం కల్పించండి

**– దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు ఆర్టీసీ ఉద్యోగుల వినతి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులను కలిసి తమకు శ్రీకాళహస్తీశ్వరుని దర్శన భాగ్యం కల్పించడానికి ప్రత్యేక ఐడి కార్డులు మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. బుధవారం ధర్మకర్త మండలి అధ్యక్షులు ఛాంబర్‌లో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులతో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సమావేశమై చర్చించారు. తిరుమలలో తిరుమల డిపోకు చెందిన ఆర్టీసీ ఉద్యోగ కండక్టర్ డ్రైవర్లకు ప్రత్యేక ఐడి కార్డులు మంజూరు చేసి వైకుంఠనాథుని ప్రత్యేక దర్శనం కల్పిస్తున్నారని తెలిపారు. తమకు కూడా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున ప్రత్యేక ఐడీ కార్డులు మంజూరు చేసి తమకు తమ కుటుంబ సభ్యులకు స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం ప్రత్యేకంగా లభించేలా చేయాలని విన్నవించారు.దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించేలా చర్యలు చేపడతామని, అయితే టీటీడీ ఇచ్చిన ప్రత్యేక దర్శనం సంబంధించిన ఆర్డర్ కాపీ ఇస్తే అదే విధంగా పాలక మండలి సమావేశంలో తీర్మానం చేసి ఆలయ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక దర్శన కార్డులు మంజూరు చేస్తామని, స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి ఎస్ కుమార్, జిపిఎస్ ఆచారి, మాధవాచారి, బి ఎస్ ఆర్ కుమార్, ప్రసాద్, కే సి రెడ్డి, నరసింహులు, సునీల్ కుమార్, అశోక్ కుమార్, ఉదయ్, వెంకటాద్రి, కిషోర్, లింగమూర్తి, షణ్ముఖం, గురునాథం, ఆర్టీసీ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.



దేవస్థానం చైర్మన్‌తో ఆర్టీసీ ఉద్యోగులు

# అన్నమయ్య సంకీర్తనల విస్తృతికి వేటూరి ప్రభాకరశాస్త్రి విశేషకృషి

## - శ్వేత సంచాలకులు భూమన్

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారిపై శ్రీ అన్నమయ్య రచించిన సంకీర్తనలను వేటూరి ప్రభాకరశాస్త్రి అనువదించి విస్తృతంగా ప్రచారం చేశారని, తద్వారా స్వామివారి వైభవం విశ్వవ్యాప్తం అయ్యిందని శ్వేత సంచాలకులు భూమన్ పేర్కొన్నారు. ప్రభాకరశాస్త్రి 136వ జయంతిని బుధవారం రాత్రి తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ముఖ్య నిఘా, భద్రతాధికారి నరసింహ కిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భూమన్ మాట్లాడుతూ ప్రభాకరశాస్త్రి కవిగా, రచయితగా, తాళపత్ర పరిశోధకుడిగా తెలుగు సాహితీరంగంలో తనదైన ముద్ర వేశారని చెప్పారు. ఉన్నతమైన సాహితీ విలువలను, తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను ప్రపంచానికి అందించిన ఘనత వేటూరి వారికే దక్కుతుందన్నారు. ఆయన పద్య సాహిత్యంతోపాటు కథలు, కథానికలు కూడా రచించారని వివరించారు. వేటూరి వారి సాహిత్యాన్ని ప్రజలకు అందించేందుకు 2007లో టీటీడీ వేటూరి ప్రభాకరశాస్త్రి వ్మాయపీఠాన్ని ఏర్పాటు చేసిందని, తాను తొలి సంచాలకుడినని తెలిపారు. వేటూరివారు సాధన చేసిన సివివి యోగ మార్గాన్ని ఇప్పటికీ తిరుపతిలోని శ్రీ కోదండ రామాలయం మాడ వీధిలో గల కేంద్రంలో తెలుసుకోవచ్చన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డా. ఆకెళ్ల విభీషణ శర్మ మాట్లాడుతూ అన్నమయ్య వర్ధంతి ఉత్సవాలను ప్రభాకర శాస్త్రి ప్రారంభించారని తెలియజేశారు. ఆంధ్ర వ్మాయ విస్తృతికి వేటూరి వారు ఎంతో కృషి చేశారని, గ్రంథ విమర్శనలో ఆయనకు మరెవరూ సాటి రారని చెప్పారు. ఎన్నో పురాతన గ్రంథాలను పరిష్కరించి టీటీడీకి అందజేశారని వివరించారు. వేటూరి ప్రభాకర శాస్త్రి బహుముఖ ప్రజ్ఞాశాలి అని, వారి జయంతి, వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా సాహితీ సభలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.అనంతరం ఎస్వీయూ తెలుగు విశ్రాంతాచార్యులు ఆచార్య సర్వోత్తమరావు "అన్నమాచార్య సాహిత్యం – వేటూరి వారి కృషి" అనే అంశంపై ఉపన్యసించారు. ఎస్వీయూ తెలుగు విశ్రాంతాచార్యులు ఆచార్య కట్టమంచి మహాలక్ష్మి "వేటూరి వారి జీవనరేఖలు" అనే అంశంపై ప్రసంగించారు. టీటీడీ ప్రచురణల విభాగం ఉపసంపాదకులు నరసింహాచార్య వందన సమర్పణ చేశారు.



## నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం..

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం బుధవారం నగరపాలక కార్యాలయంలో నగర మేయర్ ఎస్. అముద అధ్యక్షతన జరిగింది. కమిషనర్ డా. జె అరుణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, ఆర్ జి శ్రీకాంత్, సహదేవన్ పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో నగరపాలక సంస్థకు సంబంధించిన కూరగాయల మార్కెట్లు, జంతు వధశాల, ఎన్టీఆర్ బస్టాండ్, కాసు బ్రహ్మానంద రెడ్డి బస్టాండ్ లకు సంబంధించి 2024- 25 సంవత్సరానికి బహిరంగ వేలం నిర్వహించుటకు గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించడానికి ఆమోదించారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా. లోకేష్, ఏసిపీ రామకృష్ణుడు, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ప్రవచనాలు ప్రారంభం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శుఖ బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రవచనాలు ప్రారంభం ప్రారంభించిన ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, నంబూరి ఆశ్రమ మాతాజీ యోగిని, చంద్రకాళి ప్రసాద, మాతాజీ ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు.



# చంద్రబాబు రాకతో జీడీ నెల్లూరు దశతిరిగేనా!

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** నిస్సహాయ స్థితిలో ఉన్న గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మంగళవారం గంగాధర్ నెల్లూరు మండలం రామానాయుడు పల్లి వద్ద నిర్వహించిన బహిరంగ సమావేశం విజయవంతం కావడంతో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తుందన్న ఆశాభావాన్ని రేకిత్తించినట్లు అయిందని పలువురు అంటున్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం 2009లో నియోజకవర్గాల పునర్విభజన కారణంగా పురుడు పోసుకుంది. అప్పటినుండి జరిగిన మూడు పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ వరుసగా ఓటమిని చవిచూసింది. దీంతో కార్యకర్తల్లో నిరుత్సాహ, నిస్సహాయ స్థితిని నింపింది. కార్యకర్తల సమావేశాలు నిర్వహించినప్పటికీ ఏ కొద్ది గొప్ప మంది కార్యకర్తలచే జరిగేవి. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తెలుగుదేశం పార్టీ అభిమానులు ఉన్నప్పటికీ వారిని ఉత్సాహపరిచే స్థితిలో లేకుండా నాయకులు మిన్నకుండిపోయారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించాలంటే దశ, దిశా నిర్దేశం చేసే నాయకుడు రావాలని పలువురు భావించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నిర్వహించిన రా కదలిరా బహిరంగ సమావేశం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రజలు ను ఉద్దేశించి ప్రసంగించిన ఉపన్యాసాలు, రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశం పార్టీ తరఫున ప్రకటించిన మేనిఫెస్టోను బహిర్గతం చేయడంతో కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపింది. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై సందించిన విమర్శలు అభిమానుల్లో ఆశలను రేకెత్తించింది. దీంతోపాటు జిల్లాలోని మంత్రులు, శాసనసభ్యులు చేస్తున్న అవినీతి ఆరోపణలను పూసగుచ్చినట్లు సమావేశంలో చంద్రబాబు నాయుడు విశదీకరించి ప్రజలకు తేటతెల్లంగా చెప్పడంతో గంగాధర నెల్లూరులో రానున్న



చంద్రబాబు నాయుడు మాట్లాడుతున్న దృశ్యం (ఫైల్ ఫొటో)

ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తుందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయని పలువురు అంటున్నారు. ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడు మహిళలను ఉద్దేశించి వారి ఉన్నత కోసం ప్రకటించిన పథకాలు మహిళలను ఆకర్షించిందని పలువురు అంటున్నారు. యువత ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడంతో యువకుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించినట్లు అయిందని విశ్వసిస్తున్నారు. ఏదేమైనా రానున్న 60 రోజులు కీలకం అని దీంతో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తేనే తప్ప మరో పర్యాయం మనుగడలోకి రాలేక పోతుందని మేధావి వర్గం భావిస్తోంది. ఏది ఏమైనా ఎన్నికల వరకు ఆగి చూడాల్సిందే నని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కార్యకర్తలను ఉత్తేజపరిచే నాయకత్వం బట్టి గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పాగా వేసే పరిస్థితి ఉంటుందని పలువురు అంటున్నారు.

## చందమామల కోటయ్య గిరిజనుడు కాదు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరుగుతున్న కులదోపిడీ గిరిజన హక్కుల్ని హరిస్తున్న అగ్ర వర్ణస్తుడు. అతనే చందమామలా కోటయ్య అనే అగ్ర కులస్తుడు వేషం మార్చి భాష నీ మార్చి గిరిజనులను మోసం చేస్తూ గిరిజన రాష్ట్ర సెక్రెటరీగా కొనసాగుతున్నాడు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నేత కూలి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, అతన్ని ఎన్నోసార్లు కోర్టు మందలించింది. ఎస్టీ సంవత్సరములుగా సర్టిఫికెట్ ఇవ్వలేదు ఏ పార్టీ రూలింగ్ వస్తె ఆ పార్టీ ఎమ్మెల్యే దగ్గరికి పోయి తన పబ్బం గడుపుకుంటాడు. ఇటీవల అధికారంలోకి వచ్చిన జగన్ పార్టీ ఎమ్మెల్యే పేరు పెట్టి రాజీవ్ నగర్ శివారు లోని కొంతమంది ఎస్టిలను పక్కన పెట్టుకుని చెంచులక్ష్మి కాలనీగా ఒక పేరును రూపొందించి వాళ్లకి ఇంటి పట్టాలు తీసీస్తనని పేద యానాదుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి వాళ్ళని ఇబ్బంది చేస్తున్నాడు. గతంలో ఉన్న బుచ్చినాయుడు కండ్రిగ ఎంపీపీ మానికల వెంకటమ్మ యానాది. ఈమె పక్కా యానాది కులానికి సంబందించినది అయినా అదే విధంగా ఎంపీపీ బండి చిట్టిబాబు తొట్టంబేడు మండలం. అదే విధంగా పార్లమెంట్ ఏరియా కమిటీ సుబ్బయ్య కూడా పక్కా యానాది కులానికి సంబందించిన వాడు. అదే కులానికి సంబందించిన తుపాకుల రత్నమ్మ .రాష్ట్ర లీడర్ అయినటువంటి పాముల కిష్టయ్య ఏర్పేడు మండలం పాయల్ సెంటర్. వీరందరూ కూడా పక్కా యానాదులే. వారు వారి కులం గురించి పోరాటం చేయాలన్న అధికారం కలవారు మీరు ఎవ్వరూ ఎలాంటి అవినీతి కి పాల్పడలేదు. ఎక్కడ నుండో చిత్తూరు నుండి వచ్చి రాష్ట్ర అధ్యక్షుడు అని యానాదులను మోసం చేస్తూ వారు ఏదైనా ప్రశ్నిస్తే కేసులు పెట్టిస్తా.. స్టేషన్ లో వేస్తా అని బెదిరిస్తున్నారు.

# వైయస్సార్ పార్టీని గెలిపించండి

### - వైసీపీ మహిళా నేత బియ్యపు వాణి రెడ్డి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తొట్టంబేడు మండలం, పెద్ద కనపర్తి పంచాయతీ లోని, పెద్ద కనపర్తి, పెద్ద కనపర్తి హరిజన వాడ, చిన్న కనపర్తి, చిన్న కనపర్తి హరిజన వాడ, మల్లేశ్వరపురం గ్రామాల్లో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులుతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. 2 నెలలులో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి. బియ్యపు శ్రీవాణి రెడ్డికి తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మణి బాబు నాయుడు, సర్పంచ్ విమల, వీరాస్వామి ,ప్రసాద్ ,నాగరాజ్, గంగయ్య, పురుషోత్తం, శివ, రాజా, పెంచలయ్య, ప్రవీణ, చంద్రబాబు, దాము, మునిరత్నం, గెరట రెడ్డి,పార్టీ కన్వీనర్ శంకరయ్య, రవీందర్ రెడ్డి, కన్వీనర్ భక్తవత్సలం, చైర్మన్ మనీ నాయుడు, రమణయ్య నాయుడు,కోవి చంద్రయ్య నాయుడు,కోన్నలి రమేష్, ఢిల్లీ బాబు, భాస్కర్, గేరటారెడ్డి, శ్రీరాములు రెడ్డి, సునంద ,సునీత, సుబ్రహ్మణ్యం నాయుడు, గురవారెడ్డి, గిరి రెడ్డి, మోహన్, రవేంద్ర నాయుడు, గుడ్లూరు వెంకటరమణ నాయుడు, షాబీర్, సురేష్ రెడ్డి, రఘునాథ రెడ్డి, రఘురామ్, ప్రకాష్ రెడ్డి,ప్రేమ్,గిరి, షరీఫ్, రమేష్ ,వినోద్, గురుమూర్తి, వేమలయ్య, చెంచురామి రెడ్డి, గొట్టిపూడి మోహన్, కొగిలమణి, జగదేశ్వర్ రెడ్డి, సునీల్ రెడ్డి, సుబ్బారామయ్య, వినోద్, వెంగల్ రావు, రమణా రెడ్డి, దీపక్, మోహన్, నరసింహులు, జగదీష్, గంధంఆనంద్, తీర్థరామన్, చోడవరం భాస్కర్ రెడ్డి, కొగిల మనోజ్, మనీ, నరసింహులు, నెలవళ్ళ ప్రసాద్, గంధం శీను, రాజేంద్ర, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, వీరస్వామి, సుబ్బరాయుడు, వెంకీ, సుబ్బయ్య, అల్లయ్యా, రమణారెడ్డి, రంగయ్య, చంద్రబాబు, గోపి నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, సుబ్రమణ్యం యాదవ్, నరసింహా నాయుడు, వెంగళరావు, దీపక్, మండల నాయకులు, కార్యకర్తకు పాల్గోన్నారు.



## శ్రీకాళహస్తి జయహెూ బిసి సభకు తరలి రండి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు గురువారం శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ భవన్ నందు తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిర్వహించుకుంటున్న జయహెూ బిసి కార్యక్రమానికి పెద్దయెత్తున ప్రజలు హాజరు కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియంతృత్వ విధానాలతో వెనుకబడిన కులాలను అణచివేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక చర్యలను బిసి వర్గాలకు వివరించే కార్యక్రమాలను రూపొందించుకోవడానికి తెలుగుదేశం పార్టీకి చెందిన క్రియాశీలక బిసి కార్యకర్తలు ఈరోజు స్థానిక శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారని దశరథాచారి పేర్కొన్నారు. బిసి వర్గాల ఓట్లు దండుకోవడానికి మోసపూరితమైన హామీలను గుప్పించి, బిసి ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి తన వికృత రూపం బహిర్గత పరచి గడచిన నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా ఉన్న బిసి వర్గాల అంతమే లక్ష్యంగా పాశవిక దాడులకు పాల్పడుతున్నాడని దశరథాచారి ఆరోపించారు.గడచిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ కాలంలో రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకెళ్ళిన బిసి వర్గాలు, జగన్మోహన్ రెడ్డి యొక్క కక్ష పూరిత రాజకీయ పాలన కారణంగా నేడు ఉపాధి అవకాశాలు లేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారని దశరథాచారి ఆరోపించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు రేణుకాదేవి, డా.యం.ఉమేష్ రావు, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, గాండ్ల తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, తెలుగు యువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కె.వి.ప్రతాప్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు కార్యదర్శులు యం.యస్.రెడ్డి, భాస్కర్ గౌడ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, తిరుపతి పార్లమెంటు నాయకులు గోవిందు, బీమాల మునికృష్ణ, ఢిల్లీ బాబు, రాము, రామచంద్రయ్య, కుమార్, వేలు, దుర్గ, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ దశరథచారి

# అంగన్వాడీ సేవలపై కళాజాత

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం రామానుజ పల్లి, పాపనపల్లి గ్రామల్లో పూర్వప్రాథమిక విద్యపై క్రై సన్ టివి సహకారంతో కళాజాత కార్యక్రమాలను నాగేశ్వరరావ్ కళాబృందంచే నిర్వహించబడినది. కళా బృందం వారు పాటలు, నాటికలు ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడం జరిగినది. ముఖ్యంగా గర్భిణి స్త్రీల కు, బాలింతలకు, 6 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు, అంగన్వాడీ సెంటర్ల యొక్క ఉపయోగాలు, అందిస్తున్న సేవలు, పోషకాహారాలు తదితర అంశాల పై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రగతి ప్రతినిదులు ప్రభాకర్, రామచంద్ర మాట్లాడుతూ క్రై, సన్ టివి సహకారంతో రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాలలోని 12 అంగన్వాడీ సెంటర్లలో మౌళిక వసతుల కల్పనలో బాగంగా పిల్లలకు ఉపయోగపడు ఆట వస్తువులు, కుర్చీలు, బల్లలు, గ్లాసులు, ప్లేట్లు, వైట్ బోర్డు తదితర వస్తువులను అంగన్వాడీ సెంటర్లకు పంపిణీ చేయడం జరిగినది. ప్రజలలో అవగాహన పెంపొందించడానికి కళాజాత కార్యక్రమాలు 12 అంగన్వాడీ పరిదిలోని గ్రామాలలో నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. పిల్లల



తల్లిదండ్రులు, గర్భిణి స్త్రీలు, బాలింతలు అంగన్వాడీ సేవలను ఉపయోగించుకొని లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సిబ్బందితో పాటు యస్‌సివి. లీడర్లు రత్నయ్య, కలివేలయ్య, చిన్నయ్య, సుబ్రమణ్యం, రవి, వెంకటేష్, అంగన్వాడీ కార్యకర్తలు మాధవి, శారద, జ్యోతి సచివాలయం సిబ్బంది చెంచులక్ష్మీ, ప్రసాద్, జయచంద్ర, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై దృష్టి పెట్టండి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** వేసవి కాలం సమీపిస్తుండడంతో మండలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా తక్షణమే సమస్యపై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని పెద్దపంజాణి ఎంపీపీ రెడ్డెప్ప పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పెద్దపంజాణి మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తుండడంతో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో తాగు నీటి సమస్య పై దృష్టి పెట్టి తాగు నీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత మూడు నెలల్లో వివిధ శాఖలలో జరిగిన అభివృద్ధి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆయా శాఖల అధికారులు ఈ సర్వసభ్య సమావేశంలో వివరించారు. పెద్దపంజాణి మండల విద్యా శాఖ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపంజాణి ఉన్నత పాఠశాల వద్ద వచ్చే విద్యా సంవత్సరం నుండి జూనియర్ కళాశాల ప్రారంభమవుతుందని ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుండి ఆదేశాలు మంజూరయ్యాయని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ఈ విషయాన్ని తెలియజేసి వచ్చే విద్యా సంవత్సరం పెద్దపంజాణి మండల కేంద్రములోనే జూనియర్ కళాశాల మంజూరు అయినందున విద్యార్థులను చేర్పించడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుష్మ కీర్తి, జిల్లా వైద్య శాఖ సలహాదారు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు బాబురెడ్డి, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, అంజమ్మ, ఎంపీడీవో అబ్దుల్ రహీం, తహశీల్దార్ నాగేంద్ర, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి బుధవారం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేణిగుంట - చంద్రగిరి టౌన్ సర్వీస్‌లు పునః ప్రారంభించాలి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట చంద్రగిరి మద్య టౌన్ సర్వీస్‌లను పునః ప్రారంభించాలని రేణిగుంట బిజెపి అధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. బుధవారము భారతీయ జనతా పార్టీ రేణిగుంట మండల అధ్యక్షుల జిపాలెం తేజవతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ టౌన్ సర్వీసులు వలన విద్యార్థులు సులభతరంగా కళాశాలకు యూనివర్సిటీలకు వెళ్లేవారని అలాగే



వ్యాపారస్తులు వృ ద్ధులు మహిళలు నిరంతరం సౌకర్యవంతంగా ప్రయాణించేవారు. బస్సులు లేకపోవడం వలన అనేక ఇబ్బందులతో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ మాట్లాడుతూ పుత్తూరు సత్యవేడు వెళ్లే బస్సులు రేణిగుంట వైపు వెళ్లేలా ఏర్పాటు చేయాలని, బస్టాండ్ లో మరుగుదొడ్లు మరమ్మతులు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ఇన్చార్జ్ లింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జనరల్ సెక్రెటరీలు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, తండ్లం వెంకటరమణారెడ్డి, సీనియర్ నాయకులు జీపాలెం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఓటర్ల పై అవగాహన సదస్సు



ర్యాలీ నిర్వహిస్తున్న డీఆర్‌డీఏ సభ్యులు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో మండి కృష్ణాపురం గ్రామపంచాయతీ నందు వెలుగు సిసి లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాథరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన భారత పౌరులు ఎవరికైనా ఓటు హక్కు లేకపోతే నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఓటును ఎలా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. కొత్త ఓటర్లకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. సచివాలయాల ద్వారా తమ ఓటు ఉన్నది లేదో, అన్నది తెలుసుకోవాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ లోకనాథ్ రెడ్డి మరియు సంఘమిత్ర, సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శాంతిపురం మండల తహశీల్దారుగా మురళీకృష్ణ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురంలో బుధవారం తహశీల్దార్‌గా మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. మండల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. అదే విధంగా రెవెన్యూ పరమైన అం శాలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. రీసర్వే ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతంగా పూర్తి చేయాలని వీఆర్వోలకు సూచించారు. అనంతరం తహశీల్దారును సిబ్బంది డిటి కౌలేష్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, వీఆర్వోలు ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గుడిపాల మండల నూతన తాహిసిల్దార్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం ఎన్నికల విధులలో భాగంగా బదిలీపై వచ్చిన గుడిపాల మండలం తహసిల్దార్ విజయలక్ష్మి బాధితులు చేపట్టారు. ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో అనంతపురం జిల్లాలో పని చేశానని తెలిపారు. ఇక్కడ పరిస్థితులు బట్టి ఇక్కడ ఉన్న రెవెన్యూ సమస్యలపై వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని, స్పందన ద్వారా అందిన అర్జీలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు నాయకులను సమన్వయం చేసుకుని వెళ్తానని ఆమె తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వంశీకృష్ణ, డి,టి కళ్యాణి, ఆర్ ఐ, రమా సాయి. వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న విజయలక్ష్మి

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహిస్తున్న ఏటీఎం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వెదురుకుప్పం ఏపిఎం కవిత కోరారు. బుధవారం మండలంలోని పాత గుంట, వెదురుకుప్పంలో ఓటు హక్కు వినియోగంపై ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం కవిత మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం సీనియర్ సిటిజనులను సత్కరించారు. కార్యక్రమంలో సీసీలు, సంఘమిత్రాలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విద్యార్థులు విధితోపాటు వృత్తి విద్య కోర్సులను రాణించాలని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆటో మొబైల్స్ వాహనాలు ట్రేడ్ రంగంపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండా లని శిక్షకులు కుమారి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఓ ప్రైవేటు షోరూమ్ వద్ద విద్యార్థులకు అవగా హన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠ శాల విద్యార్థులతో కలిసి ర్యాలీ అనంతరం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శిక్షకులు కుమారి

## రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడాలి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పట్ల రెవిన్యూ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నందుకు నిరసనగా బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా బహు జన సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర నాయకులు అశోక్, జాతీయ మానవ హక్కుల జిల్లా నాయకులు డివి మునిరత్నం వేలాయుధం, పార్థసారథి, మండల నాయకులు మంజునాథ్ మాట్లాడుతూ పెద్దపంజాణి మండలం కరసనపల్లి గ్రామపంచాయతీ దాసార్లపల్లి గ్రామానికి చెందిన గంగన్న కుమారుడు వెంకటస్వామి 1993లో కొళత్తూరు పంచాయతీ నేలపల్లి గ్రామవాసి గువ్వల వెంకటప్ప కుమారుడు గంగులప్ప వద్ద సర్వే నెంబరు.84 -2 లో 1.45 సెంట్లు భూమిని కొనుగోలు చేశారని,అప్పటినుండి పాస్బుక్కు ఆన్లైన్ నమోదు కోసం పెద్దపంజాణి మండల కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు స్పందించకుండా అదే భూమిని అగ్రకులదారుల పేరున



నమోదు చేయడం దుర్మార్గమన్నారు. అదేవిధంగా పెద్దపంజాణి మండలం శ్రీ రామాపురం వద్ద దళిత చెంగయ్యకు చెందిన సర్వేనెంబర్ 280-10లో 0.56 సెంట్లు భూమిని రెవిన్యూ అధికారుల చొరవతో ఎ 1.17 సెంట్లు శ్రీనివాసులు అనే ఇటుకుల వ్యాపారిగా పేరున ఆన్లైన్లో నమోదు చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. డిప్యూటీ తహశీల్దార్ పణి కుమార్ స్పందిస్తూ ఈ విషయాలను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

# విద్యుత్ లోక్ ఆదాలత్‌తోనే సమస్యలు పరిష్కారం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ అదాలత్ కార్యక్రమంతో సమస్యల పరిష్కారం జరుగుతాయని రిటైర్డ్ జడ్జ్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి అన్నారు. బుధవారం పెనుమూరు సబ్‌స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ లోక్ అదాలత్ సమావేశానికి వివిధ గ్రామాల నుంచి రైతులు హాజరై సమస్యలపై వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు కే రామ్మోహన్‌రావు, సాంకేతిక సభ్యులు ఎస్ఎల్ అంజని కుమార్, స్వతంత్ర సభ్యులు జి ఈశ్వరమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, మండల, స్థాయిలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం, హెచ్చు తగ్గులు, మీటర్ సమస్య, ఎక్కువ బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్లలో ఓవర్‌లోడ్‌తో దగ్ధమవడం, బిల్లుల పేరులో మార్పు, స్తంభాల మార్పు, లూజ్‌లైన్లు వంటి సమస్యలపై అధికారులు సకాలంలో స్పందించాలన్నారు. వీటిని వెంటనే పరిష్కరించకుంటే సంబంధిత అధికారికి జరిమానా విధించి వాటిని వినియోగదారులకు అందిస్తామన్నారు. అనంతరం రామకృష్ణా పురం సర్పంచి దూది వెంకటేష్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై అధికారులు దృష్టికి వినతి పత్రం అందజేశారు. అనంతరం శాతంభాకం ఎంపీటీసీ యశోద రెడ్డి మాట్లాడుతూ మండలంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకొచ్చిన విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ పద్మనాభం పిల్లై, ఏడిఏ జ్ఞానేశ్వర్, ఎస్ఏఓ శ్రీనివాసులు, ఏఈ నీరజ, ఎల్ఐలు పద్మనాభం నాయుడు, ప్రభాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ జడ్జి నివాస ఆంజనేయ మూర్తి



# పిల్లల ఆరోగ్యం కోసం ఆల్బెండజోల్ మాత్రలు తినిపించాలి

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** పిల్లలు ఆరోగ్యం కోసం ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా తినిపించాలని నగర మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. ఫిబ్రవరి 9న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను మేయర్, కమిషనర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ప్రభావతి దేవి, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ తదితరులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగరపాలక పరిధిలోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు అవసరమైన మాత్రలను ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, కళాశాలలో విద్యార్థులకు ఈనెల 9వ తేదీ మధ్యాహ్నం భోజనం తర్వాత నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రను నమిలి మింగించాలన్నారు. 1 నుంచి 2 వయస్సు మధ్య ఉన్న పిల్లలకు అర్ధ మాత్ర, 2 నుండి 19 సంవత్సరాల మధ్య పిల్లలకు 400గ్రా ఒక్క మాత్ర నమిలి మింగించాలన్నారు. మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాతే మాత్రను నమిలి మింగించవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీకాంత్, సహదేవన్, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డా, లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం గోడ పత్రిక ఆవిష్కరణ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గోడ పత్రికను ఎంపీడీవో మోహన్ మురళి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న జాతీయ నులిపురుగుల దినోత్సవ పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మాత్రలు ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, ఏవో హేమలత, వైద్యాధికారులు గోపీనాథ్, అంగన్వాడి సూపర్వైజర్ ఇందిరా, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గం సేవా తత్పరుడు బొల్లినేని జగన్నాథం నాయుడు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి మాజీ సర్పంచ్ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పట్టున్న నాయకుడు, సేవా తత్పరుడు, నిరంతర నిత్య అన్నదాత, జెకె స్టీల్ అధినేత, టిడిపి సీనియర్ నాయకులు బొల్లి నేని జగన్నాథం నాయుడు శ్రీకాళహస్తి పట్టణంలో జెకె స్టీల్ షాప్ దగ్గర పేదవాళ్లకు నిరంతర నిత్య అన్నదానం చేస్తూ, నియోజకవర్గంలో పలు గ్రామాల్లో దేవాలయ నిర్మాణా లకు తన వంతు ఆర్థిక సహాయం చేస్తూ, ప్రజల గుండెల్లో ఒక స్థానంసం పాదించుకున్నారు, ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ నిరంతర నిత్య అన్నదానంతో పాటు, పలు గ్రామాల్లో దేవాలయాలకు ఆర్థిక సహాయం చేస్తూ, ఆయనకు సేవ చేయడమే ఆలో చన రావడం పూర్వజన్మ సుకృతమే అని పలువురు అభినందించారు.



అన్నదాన కార్యక్రమంలో బొల్లినేని

# విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ అవసరం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు మానసికంగా ఎదగడానికి ఆశయాలను సాధించడానికి, చదువుతో పాటు క్రమశిక్షణ పట్టుదల అవసరమని, ఇవి కలిగిన ప్రతి విద్యార్థికి మార్కులు ర్యాంకులతో సంబంధం లేకుండా ఉజ్వలమైన భవిష్యత్తు వుంటుందని జియో విద్యా సంస్థల అధినేత తేజో మూర్తి పేర్కొన్నారు. బుధవారం నగరం లోని స్థానిక ఆర్ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు విజయం జూనియర్ కళాశాల 15వ వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరింపేట మునిసిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల రమేష్ బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ అత్యంత కీలకమైన ఎదుగుదల సమయమని, దీనిని సక్రమంగా ఉపయోగించుకొని మంచి భవిష్యత్తుకి మార్గం ఏర్పరుచుకోవడానికి అత్యంత ప్రాధాన్యం కలవారని అందుకు విజయం విద్యాసంస్థలు ఒక చక్కటి నెలవుగా ఆయన అభివర్ణించారు. ఏకాగ్రత ఎవరినయినా ఉన్నత శిఖరాలకు చేర్చుతుందన్నారు. అనంతరం కళాశాల అధినేత డా. తేజోమూర్తి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాశం ఒక మనిషిని అనూహ్యమైన విజయాల వైపు పయనించేటట్లు చేస్తుందని మార్కులు, ఉద్యోగాల కంటే పరోక్ష అసులైన వినయ విధేయతలు సంస్కారం జీవితంలో అతి ముఖ్యమని తెలిపారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఉద్యోగాల కల్పన ఎక్కువగా వున్నాయి. ప్రతి విద్యార్థికి అపారమైన ఉద్యోగ అవకాశాలు అందుబాటులో వున్నదని, నైపుణ్యం పెంచుకొంటూ అవకాశాలని అందిపుచ్చుకోవాలని అన్నారు. తదనంతరం కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. శైలజా మూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సహజమైన తెలివి తేటలు వుంటాయిని. దానిని గుర్తించి అందురూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అకుంఠితమైన దీక్ష పట్టుదల వుంటే సాధించలేనిది వుందదని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్యార్థినులకు అవగాహన సదస్సు



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** కుప్పం లయన్స్ క్లబ్, బెంగళూరుకు చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రేరణ వారి అధ్వర్యంలో మండలంలోని కస్తూరి బా పాఠశాల విద్యార్థినులు ఆరోగ్య పరమైన అంశాలు పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రేరణ సభ్యులు, రీజినల్ చైర్ పర్సన్ డా. ఎ. మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రేరణ సభ్యులు మాట్లాడుతూ కుప్పం ప్రాంతానికి రావడం తమ కు ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యంగా తాము చెప్పట్టిన ఈ కార్యక్రమం మహిళలో చైతన్యం రావాలనే ఉదేశం తో మొదలు పెట్టమని అదే మహిళలో సహజంగా జరిగే ఋతుస్రావం సమాజంలో ఇప్పటికీ ఈ ఋతుస్రావంపై అక్కడక్కడ మూఢనమ్మకంగా భావిస్తూ మహిళలను మానసికంగా భాద పెడుతున్నారని,అంతే కాకుండా మారుమూల ప్రాంతాల్లో ఉన్న వారు దీనిపై అవగాహన లే అనారోగ్యాలను కొని తెచ్చుకుంటున్నారు అని వాటి అన్నిటికీ ముగింపు పలకలనే ఉద్దేశంతో తమ లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రేరణ వారు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కుప్పం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రీజనల్ చైర్ పర్సన్ మహేష్ మాట్లాడుతూ బెంగళూరు నుండి తమను వెతుక్కుంటూ ఇంత దూరం రావడం అది కూడా సమాజానికి ఉపయోగపడే ఓ మంచి కార్యక్రమాన్ని తమ ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో గొప్పగా ఉందని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రేరణ క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాల వలన సమాజంలో మార్పులకు ఎంతగానో దోహద పడతాయని వీటి వలన సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను నుండి ప్రజలను విముక్తులను చేయవచ్చన్నారు. తాము కుప్పం లయన్స్ క్లబ్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలను అదేవిధంగా విద్యార్థినిలకు ఉపయోగపడే విధంగా కరాటే మరియు యోగ వంటి కార్యక్రమాలను కూడా ప్రతి వారం నిర్వహిస్తుంటామని తెలిపారు. తమ సేవలను గుర్తిస్తూ బెంగళూరు నుండి కస్తూరిబా పాఠశాలకు ఋతుస్రావానికి సంబంధించిన 80 వేల రూపాయలు, సంవత్సరానికి ఉపయోగపడే ఆరోగ్య పరమైన ప్రమాణాలతో కూడిన వస్తువులను విద్యార్థినిలకు అందించినట్లు తెలిపారు. విద్యార్థినిలకు మేన్సురల్ హైజిన్ ఓరెంటేషన్ కార్యక్రమంలో కుప్పంలో పేరుందిన కేసీ ఆసుపత్రి వైద్యులు డా. శిల్ప విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తూ వాటి వలన ఏర్పడే ఆరోగ్య సమస్యల గురించి వివరిస్తూ వాటి నుండి ఎలా బయటపడాలో విద్యార్థినీలకు తెలియజేశారు. ఇటువంటి సమస్యలపై ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అయితే తమ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలను అందించడానికి ముందుంటామని ఆమె తెలిపారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు తమ పాఠశాలలో లయన్స్ క్లబ్ వారు అందిస్తున్న సేవలను వివరిస్తూ యోగా , కరాటే అతిథులు ముందు విద్యార్థిని ప్రదర్శించారు. కరాటే, యోగా ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని వాటిని విద్యార్థినిలకు బోధించిన కరాటే మాస్టర్ ఏకాంబరం, యోగ మాస్టర్ గణేష్ ను రీజినల్ చైర్ పర్సన్ డా. మహేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పీజీ సెల్వం, లెనిన్, చరణ్, కృష్ణమూర్తి, పాఠశాల ప్రిన్సిపల్ మాధవి, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# సీమ అభివృద్ధే సాధనే మా ధ్యేయం

## - రాయలసీమ సాగునీటి సాధన సమితి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో రాయలసీమ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టాల్సిన అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానించారు. రాయలసీమ అభివృద్ధికి చేపటాల్సిన అంశాలను మాంగాటి గోపాల్ రెడ్డి అధ్యక్షతన రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం యూత్ హాస్టల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిద రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనగా ఈ సమావేశానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సీమ అభివృద్ధికి అత్యంత తక్కువ సాగునీటి వసతి కల్పించిన చిత్తూరు జిల్లాలో చెరువుల అభివృద్ధికి, గాలేరు నగరి, హంద్రీనీవా కాలువలు నిర్మాణానికి ప్రాధాన్యత నివ్వాలని బొజ్జా దశరథ రామిరెడ్డి డిమాండ్ చేశారు. రాయలసీమలో చెరువుల పరిరక్షణ, నిర్మాణం, వాటిని వాగులు, వంకలు, నదులు, కాలువలతో అనుసందానం అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. రాయలసీమకున్న నీటి హక్కులలో 40 శాతం నీటిని కూడా వినియోగంచకొనలేని పరిస్థితిలలో, ఈ పరిస్థితిని సరిదిద్దడానికి బడ్జెట్ కేటాయింపులలో అగ్రస్థానం కల్పించాలని, విభజన చట్టంలో పేర్కొన్న గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ, వెలిగొండ ప్రాజెక్టులు సత్వరం పూర్తిచేసి, నికర జలాలు కేటాయించాలని, బుందేల?ండ్, కోరాపుట్, బోలంగీర్ తరహా ప్రత్యేక ప్యాకేజీ నిధులు సాధించి రాయలసీమ అభివృద్ధికి తోడ్పడాలని, హైకోర్టు, జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, కడప ఉక్కు కర్మాగారం, ఎయిమ్స్ రాయలసీమలో ఏర్పాటు చేయాలని, రాష్ట్ర సచివాలయం, రాష్ట్ర స్థాయి కార్యాలయాలు, కార్పొరేషన్ లలో 40 శాతం ఉద్యోగాలు రాయలసీమ యువతకు కేటాయించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో టిడిపి తిరుపతి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నాగరాజు, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల వెంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నం పెంచలయ్య, రిపబ్లికన్ పార్టీ దక్షిణ భారత అధ్యక్షులు అంజయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా రాష్ట్ర అధ్యక్షులు నగేష్, దళిత పోరాట సమితి నాయకులు చిన్నం కాళయ్య, జానపద భజన కళాకారుల సంఘం జాతీయ పులిమామిడి యాదగిరి, స్వచ్చంద సేవా సంస్థల ప్రతినిధులు రామకృష్ణ, బాలకృష్ణ, బి జి నాయుడు, రాయలసీమ ప్రజా సంఘాల నాయకులు పర్వేజ్, ముని బాబు, చంద్రబాబు, రాయలసీమ ప్రజా సంఘాల సమన్వయ వేదిక సభ్య సంస్థల కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రా కదలిరా కార్యక్రమం దిగ్విజయం

## - మాజీ ఎమ్మెల్సీ రాజ సింహులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించిన రా కదలిరా కార్యక్రమం దిగ్విజయంగా జరిగిందని మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజసింహులు మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో స్థానిక అసెంబ్లీ అభ్యర్థి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ థామస్ ఆధ్వర్యంలో రా కదలిరా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ప్రజలు రావడం జరిగిందని, ప్రధానంగా చిత్తూరు నియోజకవర్గం నుంచి 80 బస్సులలో ప్రజలు కార్యకర్తలు రావడం, 6000 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించడం మునుపెన్నడూ జరగలేదని తెలిపారు. రా కదలిరా కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నియోజకవర్గ ఇన్చార్జి థామస్‌ను జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులను అభినందించారన్నారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వెంకిటీల సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ జెడ్పి చైర్మన్ గీర్వాణి చంద్ర ప్రకాష్, మాజీ మేయర్ కటారి హేమలత, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ, తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు



# పురందరదాస కీర్తనలతో మార్మోగిన సప్తగిరులు

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమలలోని కల్యాణ వేదికలో దాదాపు 300 మంది ప్రముఖ కళాకారులు ఆలపించిన పురందరదాసుల కీర్తలనతో సప్తగిరులు మార్మోగాయి. శ్రీ పురందర దాసులవారి ఆరాధన మహెూత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం " శ్రీ వేంకటేశ నవరత్నమాల " సంకీర్తనా కార్యక్రమం వైభవంగా జరిగింది.టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో దాస భక్తులు సామూహికంగా పురందరదాస కృతులను ఆలపించారు. ఇందులో “”దాసన మాడికో ఎన్న”... “ఇందు నిన్న స్మరయ... వెంకటేశనే”, “తిరుపతి వెంకటరమణ...బారదో కరుణ”, శోభానే శోభానే... తదితర కీర్తనలు భక్తి సాగరంలో ముంచెత్తాయి. దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి పిఆర్ ఆనంద తీర్థచార్యులు, ప్రముఖ సంగీతకారిణి డా.ద్వారం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు కేటాయించిన భూమికి హద్దులు ఏర్పాటు చేయండి

## - జర్నలిస్టల హౌసింగ్ సొసైటీ ఏర్పాటు
## - జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జర్నలిస్టల హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ పాత్రికేయులకు సూచించారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ పుల్లయ్యతో కలసి జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ జర్నలిస్టల హౌసింగ్‌కు గుర్తించిన భూమిని సర్వే చేసి సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని, జర్నలిస్టల హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పుంగనూరు, వి.కోటకు సంబం ధించి భూమిని త్వరితగతిన గుర్తించాలని పలమనేరు ఆర్‌డిఓను ఆదేశించారు.

ఈ సమావే శంలో చిత్తూరు, పలమనేరు, కుప్పం ఆర్డీఓలు చిన్నయ్య, మనోజ్‌కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ ల్యాండ్స్ అండ్ సర్వే అధికారి గౌస్ భాషా, కమిటీ మెంబెర్స్ సహదేవ, జయరాజ్, సయ్యద్ అక్రమ్, డిఐపిఆర్ఓ బిపద్మజ, చిత్తూరు గుడిపాల తహాశీల్దార్‌లు శ్రీ నివాసరెడ్డి విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ కిరణ్, చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సెక్రెటరీలు లోకనాథ, అశోక్ కుమార్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.


జర్నలిస్టుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్

# గాంధీ సర్కిల్ వద్ద భారీ ఈవీఎం నమూనా..

## - ఈవీఎంల వినియోగంపై అవగాహన

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా చిత్తూరు గాంధీ విగ్రహ కూడలిలో భారీ ఈవీఎం నమూనాలు ఏర్పాటు చేశారు. ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ ఆధ్వర్యంలో అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నగరం మధ్యలో గాంధీ విగ్రహ కూడలిలో ఏర్పాటు చేసిన భారీ ఈవీఎం నమూనా ఆకట్టుకుంటోంది. ఈవీయంలో ఓటింగ్ విధానం పై ఈ నమూనా ఆధారంగా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ఈవీఎం లో ఓటు వేసిన సందర్భంలో ఎవరికి ఓటు వేసామో.. వారి పేరు ఎదురుగా లైట్ వెలిగేలా ఏర్పాట్లు చేశారు. ఈవీఎం పనిచేసే విధానంపై ఓటర్లకు క్రమం తప్పకుండా అవగాహన కల్పిస్తున్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏసిపీ రామకృష్ణుడు, స్వీప్ ప్రచార విభాగం అధికారులు పాల్గొన్నారు.



# ఎవరిని మభ్యపెట్టడానికి ఎన్నికల ముందు ఈ డీఎస్సీ..?

## - ఈ డీఎస్సీతో ఒరిగేదేమీ లేదు.. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు

**తిరుపతి, మేజర్ న్యూస్ :** వైసిపి జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఏపీపీఎస్సీ నుంచి కానీ, డిఎస్సీ నుంచి గాని ఒక్క ఉద్యోగము భర్తీ చేయకుండా నేడు హడావిడిగా ఎన్నికల ముందు డీఎస్సీ ప్రకటన జారీ చేయడం వైసిపి దివాలా కోరుతనానికి నిదర్శనమని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవి నాయుడు విమర్శించారు. బుధవారం రవి నాయుడు తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ 2019 కి ముందు నేను రాగానే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహిస్తానని డాంబికాలు పలికి తీరా అధికారంలోకి వచ్చాక ఐదేళ్లపాటు నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకున్న దుర్మార్గపు ప్రభుత్వం ఈ వైసీపీ దని విమర్శించారు. ఈ ఐదేళ్లలో నిరుద్యోగులకు ఎటువంటి నోటిఫికేషన్ ఇచ్చారా ?. ఇప్పుడు ఇవ్వకపోతే దెబ్బ గట్టిగా తగులుతుందని భయంతో హడావిడిగా ఇప్పుడు డీఎస్సీ ప్రకటన విడుదల చేశారన్నారు. అది కూడా కేవలం 6100 పోస్టులతో? తూతు మంత్రంగానే ప్రకటన చేశారు అన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణని అసలు సిగ్గుందా అని తాను అడుగుతున్నానని ప్రశ్నించారు.మాట తప్పం మడమ తిప్పమంటూ ప్రగల్భాలు పలికిన జగన్ ఎలాగూ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే మాట తప్పుతూ మడమ తిప్పుతూ ఐదేళ్ల కాలం గడిపేసాడని పేర్కొన్నారు. ప్రతి ఏటా జనవరి 1న జాబ్ కేలండర్ వేస్తానని చెప్పిన మాటకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మంగళం పాడేశారని విమర్శించారు. గత ఎన్నికల ముందు ఊరువాడా తిరిగి జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రచారాలు మర్చిపోయావా అని ప్రశ్నించారు. గత కొన్నాళ్లుగా 6000 పోస్టులతో ప్రభుత్వం డీఎస్సీ రిలీజ్ చేయబోతుందన్న సమాచారంతో రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ అభ్యర్థులు పోస్టుల సంఖ్య పెంచాలని, ముఖ్యమంత్రి గత ఎన్నికల ముందు చెప్పినట్లు మెగా డీఎస్సీ విడుదల చేయాలని ఎంతగానో పోరాడుతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాను ఒక మాట చెబుతున్నా మొన్నటికీ మొన్న విజయనగరంలో డీఎస్సీ అభ్యర్థులు ఎంత పెద్ద ఉద్యమాన్ని నడిపారో మనమంతా




చూసాం.అని, ఆ ఉద్యమాన్ని చూస్తే నాకెందుకో 2014 ముందు విజయనగరంలో జరిగిన సమైక్యాంధ్ర ఉద్యమం గుర్తుకొచ్చిందన్నారు. ఆనాడు మంత్రి బొత్సకు వ్యతిరేకంగా విజయనగరం ఏకమై కదిలి నినదించిందని,మరలా ఇప్పుడు అదే విజయనగరం యువతలో అంతటి సమరోత్సహం కనబడుతుందని తెలిపారు.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోరమైన ఓటమి పాలవ్వడం ఖాయం అని, రాష్ట్రంలోని నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత ఈ రాష్ట్రాన్ని కాపాడాలని రవి నాయుడు విజ్ఞప్తి చేశారు. ఏది ఏమైనా 2024 ఎన్నికలలో వైసిపి పాలనకు చిమ్మర గీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రమంతా సుభిక్షంగా పాలన జరుగుతుందని రవి నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.